https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం/డిసెంబర్/23/2022
https://vijayamdaily.com



## ఎలక్ట్రానిక్ కాంటాలతో
# బురిడీ..!



- రైతుల నోట్లో మట్టి కొడుతున్న దళారులు
- వ్యాపారుల ఇష్టారాజ్యం
- ట్రేడ్ లైసెన్సులు లేకుండానే కొనుగోళ్లు
- పత్తి కొనుగోళ్లలో దళారుల చేతివాటం
- అన్నదాతలను పట్టించుకోని అధికారులు
- దళారుల దోపిడీతో నష్టపోతున్న రైతన్నలు
- గ్రామాల్లో కాంటాలతో మోసం

(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో)
(చామంచుల. కృష్ణార్జునరావు):
ఆరుగాలం వ్యవసాయం చేసి పండించిన పంటను తీరా చేతికొచ్చే సమయంలో రైతన్నల కడుపును కొట్టి దళారులు తనకున్న తెలివితేటలను ఉపయోగించి రైతన్నలను బురిడీ కొట్టించి జేబులు నింపుకుంటున్నారు. పల్లె పల్లె తిరుగుతూ గ్రామాల్లో అమాయక రైతులు పండించిన పంటను గుర్తింపు లేని కాంటాలతో గూడ్స్ ట్రాలీల్లో తెల్ల బంగారం, ఎర్ర బంగారం, దాన్యం, ఇలా ఒకటేమిటి అన్నింటినీ కొనుగోలు జరుపుకుంటున్నారు. టెక్నాలజీని అడ్డం పెట్టుకొని ఎలక్ట్రానిక్ కాంటాలను మిషన్లను ట్యాంపరింగ్ వేస్తూ రైతన్నల కళ్ళలో కారం కొడుతూ దళారులు ఎంచక్కా తమ జేబులు నింపేసుకుంటున్నారు.

మిగతా 2లో..

## ఆయుష్మాన్ నిధుల్లోనూ..
# వివక్షే

-తెలంగాణాకు అరకొర కేటాయింపులా?
-మిగతా రాష్ట్రాలకు భారీ కేటాయింపులు
-2021 -22 లో తెలంగాణాకు కేవలం రూ.12.25 కోట్లే
-ప్రపంచ బ్యాంకు అనుమతితో భారీ రుణ ఒప్పందాలు
-కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు



**ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 22 :**
ప్రధానమంత్రి ఆయుస్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం ఏబిహెచ్ఐఎం) పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం కేటాయిస్తున్న నిధులు మరీ అరకొరగా ఉంటున్నాయని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీ నామ ఈ విషయమై గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య అవసరాలు తగ్గట్టు కేంద్రం నుంచి నిధులు కేటాయింపులు ఉండడం లేదని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలతో సమానంగా కేటాయింపులు లేకపోవడంతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సొంత నిధులు ఖర్చు చేస్తూ వైద్య రంగాన్ని దేశంలోనే మేటీగా చేశారని అన్నారు. ఈ పథకం అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..




# కరోనా.. ఈజ్ బ్యాక్

- కరోనా భయం - ఆంక్షలు అమలు చేసే యోచనలో కేంద్రం కొత్త
-వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక
-జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్యులు, అధికారులు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
కరోనా పీడ విరగడైంది.. ప్రజలందరు స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారు.. ఎవరి పనులు వారు చేసుకుంటున్నారని అనుకుంటున్న సమయంలోనే మరోసారి మాయదారి కరోనా వైరస్ 'నిన్ను వదలా బొమ్మాలి' అంటూ ప్రజల వెంటపడుతున్నది. సుమారు ఏడాది నుంచి కరోనా ఇబ్బందుల నుంచి ప్రజలు కోలుకున్న నేపథ్యంలో అందరు ఊపిరిపిల్చుకున్నట్లే కనిపిస్తుండగా, మరోసారి కొత్త వేరియంట్లతో అటు ప్రభుత్వాలను, ఇటు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది.

# ఎలక్ట్రానిక్ కాంటాలతో బురిడీ

(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో)

***ఆరుగాలం వ్యవసాయం చేసి పండించిన పంటను తీరా చేతికొచ్చే సమయంలో రైతన్నల కడుపును కొట్టి దళారులు తనకున్న తెలివితేటలను ఉపయోగించి రైతన్నలను బురిడీ కొట్టించి జేబులు నింపుకుంటున్నారు. పల్లె పల్లె తిరుగుతూ గ్రామాల్లో అమాయక రైతులు పండించిన పంటను గుర్తింపు లేని కాంటాలతో గూడ్స్ ట్రాలీల్లో తెల్ల బంగారం, ఎర్ర బంగారం, దాన్యం, ఇలా ఒకటేమిటి అన్నింటినీ కొనుగోలు జరుపుకుంటున్నారు. టెక్నాలజీని అడ్డం పెట్టుకొని ఎలక్ట్రానిక్ కాంటాలను మిషన్లను ట్యాంపరింగ్ చేస్తూ రైతన్నల కళ్ళలో కారం కొడుతూ దళారులు ఎంచక్కా తమ జేబులు నింపేసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు గ్రామాల్లో దళారులు లైసెన్సులు లేని ఫెర్టిలైజర్ షాపుల పెట్టుకున్న యజమానులు రైతన్నలకు పెట్టుబడి సాయం పేరుతో అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ధాన్యాన్ని పంటను తమకే అమ్మాలని హుకుం జారీ చేస్తూ షరతులు విధించేవారు మరికొందరు. అదే సమయంలో రైతన్నలు దూరాభారం తగ్గుతుందని స్థానిక దళారులకు ఎంతో కొంత రేటుకు ఇచ్చే వారు ఇంకొందరు దీంతో దళారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చినా.. గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి తెచ్చిన అప్పులు తీరతాయో లేదో అని కొట్టుమిట్టాడుతున్న రైతన్నల ఆవేదనను ఆసరాగా చేసుకుని దళారులు రైతన్నలకు ఎంతో కొంత ధరను అప్పజెప్పి తమ జేబులను నింపుకుంటున్నారు. రైతన్నల ఆవేదన పై "విజయం పత్రిక" అందిస్తున్న ప్రత్యేక కథనం....***

కష్టాల నష్టాలకోర్చి ఆరుగాలం వ్యవసాయం చేసే రైతన్నల కడుపుకోడుతున్నారు దళారులు. టెక్నాలజీని అడ్డం పెట్టుకొని ఎలక్ట్రానిక్ కాంటాలను మిషన్లను ట్యాంపరింగ్ చేస్తూ రైతన్నల కళ్ళల్లో కారం కొడుతూ దళారులు జేబులు నింపేసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు మండలాల్లో జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీపురం, మొండికుంట, నెల్లిపాకబంజర,బూర్గంపాడు, ఎదూళ్ల బయ్యారం, జానంపేట, కరకగూడెం, పినపాక,తదితర మండలాల్లో రైతులను బురిడీ కొట్టించి జేబులు నింపుకోవడంలో రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు దళారుల అవతారమెత్తి ఈ వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు, దళారులు రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నడంతో రైతులు సులభంగా వీరు ఉచ్చులో పడుతున్నారు. దళారులు ఎలక్ట్రానిక్ కాంటాలను రిమోట్ కంట్రోల్ తో ట్యాంపరింగ్ చేస్తూ అన్నదాతల కష్టాన్ని కిలోల చొప్పున నిస్సిగ్గుగా కొట్టేస్తున్నారు. కొంతమంది దళారులు ఎటువంటి లైసెన్సులు లేకుండానే స్థానికంగా పంటను కొనుగోలు చేస్తున్నారు. ట్రాలీ ఆటోలో పల్లెల్లో తిరుగుతూ పంటను కొనుగోలు చేస్తూ తరలిస్తున్నా అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. ట్రేడ్ లైసెన్స్ లేకుండానే పంటలను కొనుగోలు చేస్తూ ప్రభుత్వానికి ఎటువంటి పన్ను కట్టకుండా స్థానికంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఈదందా చేస్తున్నారు. న్యాయబద్ధంగా దందా చేస్తే ఇబ్బంది ఉండేది కాదు కానీ రైతుల కష్టాన్ని కిలోల చొప్పున దోచుకునే వ్యాపారంలో ఈ అక్రమ వ్యాపారులు ఆరితేరారు.

**పత్తా లేని అధికారులు .....**

గత కొన్ని రోజులుగా ఈ తతంగం నడుస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి ఇదేమిటని ప్రశ్నించిన పాపాన పోవడం లేదు మండలాలకు చెందిన ప్రజాప్రతినిదులు ఆధ్వర్యంలో సైతం ఈ దందా కొనసాగుతున్న చర్యలకు ఎవరు సాహసించట్లేదు. అక్కడక్కడ కొందరు రైతులు అక్రమాలను ప్రశ్నిస్తున్నప్పటికీ ఎంతో కొంత ఎక్కువగా చెల్లించి సమస్యను సద్దుమనిగేలా చేస్తున్నారు. ధాన్యం కొనుగోలులో వెలుగు చూసిన ఈ మోసం ఇప్పుడు పత్తి రైతులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భాలు ఒక్కొక్కటిగా బయటపడే అవకాశం ఉంది ఆరుగాలం కష్టపడిన రైతన్నలు మరింత అప్పుల ఊబిలోకి నెట్టేయకుండా కాపాడాల్సిన అవసరం అధికారులకు ఉంది. నేటికీ చేష్టలు ఉడిగి చేస్తున్న అధికార యంత్రాంగం మేలుకోవలసిన సమయం ఉంది. ఇప్పటికైనా ఈ దందాకు అధికారులు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# కరోనా ఈజ్ బ్యాక్



(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే ఇతర దేశాల్లో వైరస్ విజంభిస్తుండగా మన దేశానికి దూసుకవస్తోంది.. ఈ క్రమంలో కొత్త వేరియంట్ల పై అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్రం ఆయా రాష్ట్రాల ప్రజలను హెచ్చరిస్తోంది. దీంతో మీడియాలో, సోషల్ మీడియాలో వరస కథనాలతో మళ్లీ కరోనా ఇబ్బందులు తప్పవా అన్నట్లుగా ప్రజలు భయపడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే కేంద్రప్రభుత్వం పలు అంక్షలను అమలు చేసింది. కచ్చితంగా ప్రతి ఒక్కరు మాస్క్ ధరించాల్సిన అవసరం ఎంతైన ఉందని, సామాజిక దూరం పాటించాలని, వివాహ కార్యక్రమాలు, పంక్షన్లకు వెళ్లే వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని కేంద్రం ప్రజలకు సూచనలు చేస్తున్నారు. నిర్లక్ష్యం మంచిది కాదని, కొత్త వేరియంట్లు పుట్టుకోస్తున్న సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రం చెబుతోంది.

పూర్తి వివరాల్లోకి వెళ్తే

చైనా సహా పలు దేశాల్లో కోవిడ్ కేసులు భారీగా నమోదవుతుండటం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. విదేశాల్లో కరోనా కేసుల పెరుగుదలపై భారత్ అప్రమత్తమైంది. కోవిడ్ కేసుల పెరుగుదలపై అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు చేసింది కేంద్ర ప్రభుత్వం. కొత్త వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలని, పాజిటివ్ కేసుల నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపాలని సూచించింది. ఇన్సాకాగ్ నెట్‌వర్క్ ద్వారా కొత్త కేసులను ట్రాక్ చేయాలని సూచిస్తూ రాష్ట్రాలకు లేఖ రాసింది కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ. 'జపాన్, అమెరికా, కొరియా, బ్రెజిల్, చైనాలో ఒక్కసారిగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. కొత్త వేరియంట్లను ఇన్సకాగ్ నెట్‌వర్క్ ద్వారా ట్రాక్ చేసేందుకు పాజిటివ్ కేసుల నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపే ప్రక్రియను వేగవంతం చేయాలి. అలా చేయడం ద్వారా సరైన సమయంలో కొత్త వేరియంట్లను గుర్తించగలుగుతాం. దానికి తగినట్లుగా వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురాగలుగుతాం.' అంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తోంది.

ౣ అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం

కొత్త వేరియంట్ కరోనా విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. విదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం,వైద్యశాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు రాష్ట్ర వైద్యశాఖతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ప్రజలందరు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలో కొన్ని అంక్షలను అమలు చేసింది. సామాజిక దూరం, వ్యక్తిగత దూరం పాటించాలని, రద్ది ప్రాంతాల్లో జాగ్రత్తుల తీసుకోవాలని మాస్క్ ధరించాలని రాష్ట్ర మంత్రి తన్నీరు హారీష్ రావు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రజలందరు తప్పకుండా కోవిడ్ అంక్షలను అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. తద్వారా కరోనా వైరస్ ను మరింతగా దూరం చేసుకునే అవకాశం లేకపోలేదు.



# ఆయుష్మాన్ నిధుల్లోనూ.. వివక్షే

ప్రపంచ బ్యాంక్ అనుమతితో ఏడిబి వంటి ఆర్థిక సంస్థల నుంచి పెద్ద ఎత్తున రుణాలను తీసుకుంటూ తెలంగాణ పట్ల తీవ్ర వివక్షత చూపిస్తున్నారని నామ ధ్వజమెత్తారు. డిసెంబర్ 13,2022 నాటికి ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్(ఏడిబి)తో రూ. 300 మిలియన్లకు, జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ తో 50 బిలియన్లు. ప్రపంచ బ్యాంక్ నుంచి యుఎస్ డి 1 బిలియన్ కు రుణ ఒప్పందాలు చేసుకున్న కేంద్రం తెలంగాణా రాష్ట్రానికి ఆయుస్మాన్ పథకం కింద నిధులు ఇచ్చే విషయంలో వివక్షతను చూపిస్తుందని అన్నారు. 2021 - 22 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా రూ.584.04 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మాత్రం కేవలం రూ.11.25 కోట్లు మాత్రమే నిధులు కేటాయించి, చేతులు దులుపుకుందని విమర్శించారు. అలాగే 2022- 23 ఆర్థిక సంవత్సరంలో పథకానికి రూ.4176.84 కోట్లు కేటాయించిన కేంద్రం తెలంగాణకు మాత్రం కేవలం రూ. 102.91 కోట్లు మాత్రమే నిధులు ఇచ్చి, వివక్షత చూపించిందన్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే ఈ కేటాయింపులు మరింత స్వల్పంగా, దారుణంగా ఉన్నాయని నామ అన్నారు. గుజరాత్ రాష్ట్రానికి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 118.30 కోట్లు, జార?ండ్ కు రూ. 240.16 కోట్లు, మహారాష్ట్రకు రూ.130.79 కోట్లు, ఉత్తరప్రదేశ్ కు రూ. 650.23 కోట్లు కేటాయించారని అన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ సమాధానం ఇస్తూ ప్రధాన మంత్రి ఆయుస్మాన్ భారత్ ఇన్ఫ్రాస్టక్చర్ మిషన్ పథకాన్ని అక్టోబర్ 25,2021న ప్రారంభించామని, దేశ వ్యాప్తంగా ప్రజా ఆరోగ్య సంరక్షణ, మౌలిక నదుపాయాలను బలోపేతం చేసేందుకు ఈ పథకానికి రూ. 64,180 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

# పోలీస్ కుటుంబాల ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్టమస్ వేడుకలు

## హాజరైన పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్



(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

ప్రతి ఒక్కరూ దయాగుణంతో మెలగాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అన్నారు. పోలీస్ విభాగంలోని పోలీస్ కుటుంబాల ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుటుంబ సమేతంగా హాజరైన పోలీస్ కమిషనర్ , ఆయన సతీమణి హృదయ్ మేనన్ గారు సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 25న నిర్వహించే క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు, సోదరీమణులు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించుకోవాలని, వారి కుటుంబాల్లో పండుగ వెలుగులు నిండలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు ప్రేమ, దయ, కరుణకు ప్రతిరూపమని,ప్రపంచ యావత్తు ఘనంగా సెమి క్రిస్టమస్ వేడుకలను జరుపుకుంటున్న నేపథ్యాన్ని వ్యాఖ్యాత ఫాస్టర్ సైమన్ వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సుభాష్ చంద్ర బోస్, ఏసీపీ అంక్షాశ్ యాదవ్, ఎస్ బీ ఏసీపీ ప్రసన్న కుమార్, భస్వారెడ్డి, రవి, విజయబాబు, ఏవో అక్తరూనీసా బేగం, కమ్యూనికేషన్స్ ఇన్స్‌పెక్టర్ కృపనీరాజ, సిఐలు చిట్టిబాబు ,సర్వయ్య, సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణ, అంజలి, తుమ్మ గోపి, మల్లయ్య స్వామి, ఆర్ఐ లు, శ్రీనివాస్,రవి, తిరుపతి, శ్రీశైలం, నిర్వహులు ఏఆర్ఎస్ఐ లు మోహన్ రావు, హక్కులు, సుందర్ రావు, రఘు, నాగరాజు, జైరామ్, మనోహర్, నోవా, రాంబాబు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు తెలంగాణలో నీ రుబాబు నడవదు



- ఖమ్మంని అభివృద్ధి కి ఐకాన్ గా నిలిపింది సీఎం కేసీఆర్
-మెడికల్ కాలేజీ నా కష్టార్జితం-నా డబ్బుతో పెట్టుకున్న కాలేజీని నువ్వు పెట్టిచ్చావా..?
- చంద్రబాబు నాయుడిపై మండిపడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- చంద్రబాబు ఖమ్మం సభలో కుటీల బుద్ధిని కపట నీతిని ప్రదర్శించారు
-ఏ మొహం పెట్టుకొని ఖమ్మం లో సభ పెట్టావో చెప్పాలి
-తెలంగాణ ప్రజల బతుకులు ఆగం చేసిన బాబు పచ్చబద్ద తెలంగాణలో చిచ్చుపెట్టేందుకు మళ్ళీ బయలుదేరాడు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ ఏర్పడిన తొలి రోజు నుంచి చంద్రబాబు కుట్ర బుద్ధులు బయటపడ్డాయని, బాబు నీ రుబాబు తెలంగాణలో నడవదని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. తెలంగాణ రాష్ట్రంపై ఎదో ఒక రకమైన అబద్దాలు మాట్లాడుతున్న చంద్రబాబు ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసింది నేనే అని చెప్పుకోవడం దుర్మార్గమని, ఖమ్మంని అభివృద్ధి కి ఐకాన్ గా నిలిపింది సీఎం కేసీఆర్ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. చంద్రబాబు ఖమ్మంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాటలపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ద్వజమెత్తారు. హైదరాబాద లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో మెడికల్ కళాశాలను నేనే పెట్టించానని చంద్రబాబు నాయుడు చెప్పడం హస్యాస్పదమన్నారు. ఖమ్మంలో మెడికల్ కాలేజీ నా కష్టార్జితంతో కట్టుకుందని, నా డబ్బుతో నేను పెట్టుకున్నానని అన్నారు. ఇంతటి అబద్దాల కోరును నేనేప్పుడు చూడలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు ఖమ్మం సభలో కుటీల బుద్ధిని కపట నీతిని ప్రదర్శించారని ఆరోపించారు. ఏ మొహం పెట్టుకొని ఖమ్మం లో సభ పెట్టావో ప్రజలకు చెప్పగలవా..? అని అన్నారు. తెలంగాణ ప్రజల బతుకులు ఆగం చేసిన బాబు పచ్చబద్ద తెలంగాణలో చిచ్చుపెట్టేందుకు మళ్ళీ బయలుదేరాడని ఆరోపించారు. పోలవరానికి ఏడు తెలంగాణ మండలాలను చంద్రబాబు మోడీ మోహర్బానీతో గుంజుకుని ఖమ్మంలో గురువింద గింజల మాట్లాడుతున్నాడని అన్నారు. వ్యవసాయం దండగ అని నా అన్నోడే తెలంగాణలో ఆ ప్రాజెక్టు కట్టాం ఈ ప్రాజెక్టు కట్టామంటూ కట్టుకథలు చెబుతున్నారని ద్వజమెత్తారు. రైతులను నిర్లక్ష్యం చేసి మేము ఓడిపోయామని 2004 ఓటమి తర్వాత చేసిన ప్రకటన చంద్రబాబు ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. ఉచిత విద్యుత్ ఇస్తే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలని రైతుల అవమానపరిచిన వాడు నేడు మొసలి కన్నీరు ప్రదర్శిస్తున్నాడని ఆరోపించారు. బషీర్బాగ్లో కరెంట్ చార్జీలు తగ్గించాలన్న రైతులపై కాల్పులు జరిపించి ముగ్గని బలిగొన్నది నువ్వు కాదా బాబు అంటూ ప్రశ్నించారు. నీ అవకాశవాద రాజకీయాలు ఏపీలో ప్రదర్శించుకో తెలంగాణలో కాదు అంటూ సూచించారు. 2018లో మహాకూటమి పేరుతో తెలంగాణను వసం చేసుకోవాలి కుట్ర పన్నితే ప్రజలు ఏకమై చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు నాలుగేళ్లయినా కాలేదు మళ్ళీ గుంట నక్కల ఖమ్మం నుంచి కుట్రకు తెరలేపారనినక్కజిత్తుల నారా బాబు తెలంగాణలో నీ రుబాబు నడవదు అని ద్వజమెత్తారు. నువ్వు స్టేట్స్ మాన్ కాదు సేల్స్ మ్యాన్ అని అందరికి తెలుసని దుయ్యబట్టారు. బిజెపితో ఏపీలో పొత్తుకు తెలంగాణలో నాటకాలు వేస్తున్నావని, ఖమ్మం లాంటి సభలు ఎన్ని పెట్టిన చంద్రబాబు శ్రమ వృధాయే అని సూచించారు. తెలంగాణలో పడే కష్టమేదో ఏపీలో పడితే నాలుగోట్లైనా పెరుగుతాయిని అన్నారు. తెలంగాణలో బాబు కాళ్లకు బల్పం కట్టుకొని తిరిగిన చిల్లుపడ్డ కొండలు నీళ్లు పోసినట్టే తప్ప ఒరిగేది ఏమీ లేదన్నారు. బిజెపి షర్మిల ప్రయోగం ఫెయిల్ అయిందని బాబును పంపినట్టు అర్థమవుతుందని అన్నారు. ఏపీలో చెల్లని నాణెం..తెలంగాణలో చెల్లుతుందా..? అని ప్రశ్నించారు. తన వల్లే ఖమ్మం అభివృద్ధి చెందింది అంటుండట హాస్యస్పదమేనన్నారు. కేసీఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. ఖమ్మం జిల్లా కు తెలంగాణకు చంద్రబాబు వల్లే మొదటిగా నష్టం, అన్యాయం జరిగిందన్నారు. పోలవరానికి ఏడు మండలాలు గుంజుకున్నది చంద్రబాబు కాదా..? 440 మెగావాట్ల సీలేరు జల విద్యుత్ కేంద్రం ఏపీకి దక్కించుకుంది చంద్రబాబు కాదా..?అని ప్రశ్నించారు. ఖమ్మంలో ఒక్క సాగు నీటి ప్రాజెక్ట్ కట్టా అని చంద్రబాబు నిరూపిస్తే నేను ముక్కు నేల కు రాస్తా అని ప్రశ్నించారు. కేసీఆర్ వల్లే ఖమ్మంకు జల వైభవం వచ్చిందన్నారు. ఖమ్మంకు ఐటీ తెచ్చింది కేసీఆర్, కేటీఆర్ లే అని, మేము కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నామని ప్రజలు కోరుతున్నారని అన్నారు. మమ్మల్ని మళ్ళీ ఆగం చేయొద్దు బాబు. ఎన్టీఆర్ పట్ల బాబు కన్నా కూడా కేసీఆర్ కే ఎక్కువ ప్రేమ ఉందని అన్నారు. చంద్రబాబు హాయంలో ఖమ్మం కు బుడ్డ పైసా పని రాలేదు, పనులు కాలేదన్నారు. ఖమ్మం కరకట్ట చంద్రబాబు పూర్తి చేసుంటే మొన్న భద్రాచలంలో వరదలు వచ్చేవా..? అని అన్నారు. చంద్రబాబు సభ పెట్టిన గ్రౌండ్ చాలా చిన్నది. ఆంధ్ర ప్రదేశ్ నుంచి జనాలను తరలించారు. నాడు తెలంగాణ పదాన్ని నిషేధించిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు నాడు ఉద్యోగులను రాచి రాంపాన పెట్టాడు. నిరుద్యోగుల పొట్ట కొట్టింది చంద్రబాబే అంటూ మండిపడ్డారు. పాలమూరు పేరు చెప్పుకుని ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తెచ్చిన వ్యక్తి చంద్రబాబు. తెలంగాణ వాదాన్ని అణచి వేసింది బాబు కాదా..? అని ప్రశ్నాంచారు. అంగన్ వాడీ వర్కర్ల ను గుర్రాలతో తొక్కించింది బాబు కాదా..? బాబు నిన్న కూడా జై తెలంగాణ అనలేదని స్పష్టం చేశారు. బాబు ను చూస్తే పంచతంత్ర లోని పులి బాట సారి బంగారు కడియం కథ గుర్తొస్తోందని అన్నారు. పులి చేతిలో మోసపోయే బాటసారి కాదు నేటి తెలంగాణ తెలిపారు. కేసీఆర్ ను ఎదుర్కునేందుకు బీజేపీ రకరకాల ప్రయోగాలు చేస్తోంది ..ఇపుడు బీజేపీ పంపుతున్న నేతల జాబితా లో చంద్రబాబు చేరిపోయాడు ఆరోపించారు.డ

# చంద్రబాబును చూస్తే బీఆర్ఎస్‌కు భయం పట్టుకుంది

- ఖమ్మం జిల్లా అభివద్ది అయ్యింది తెలుగుదేశం హాయంలోనే
- చంద్రబాబు హైదరాబాద్ కు ఐటీ తీసుకొచ్చినప్పుడు పువ్వాడ అజయ్ రాజకీయాల్లో ఎక్కడున్నాడో ఆయనకే తెలియదు..?
- విలేకర్ల సమావేశంలో మంత్రి పువ్వాడ పై ద్వజమెత్తిన కూరపాటి వెంకటేశ్వర్లు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

చందద్రబాబు ను చూస్తే, ఖమ్మంలో బహిరంగ సభకు వచ్చిన జనంను చూసిన తరువాత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దడ పుట్టిందని, భయం పట్టుకుందని పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ముందుగా నిన్న జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభకు స్వచ్ఛందంగా తండోపతండాలుగా వచ్చి సభను విజయవంతం చేసిన తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఖమ్మం నగరంలో జరిగిన భహిరంగ సభను ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ నలుగురు మంత్రులు స్పందించడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఏడు మండలాలను సీలేరు ప్రాజెక్టును లాక్కున్నారని, అన్న మంత్రి అజయ్ అప్పుడు మీ మంత్రివర్గం ఏం చేస్తుందనీ, ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ మహనీయుడని వారంటే గౌరవం ఉంది అంటూనే, వారు పెట్టిన పార్టీని హేళన చేయడం మీకు తగదని సూచించారు. చంద్రబాబు ఏ మొహం పెట్టుకొని ఖమ్మంలో సభ పెట్టావు అన్న మంత్రికి సూటి ప్రశ్న వేస్తున్నమని, ఖమ్మంకు నీ స్వంతంగా తీసుకొచ్చిన నిధులు ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. ఖమ్మం అభివృద్ధి చెందింది టీడీపీ హయాంలోనేనని, తెలంగాణలో అది ఖమ్మం గడ్డలో ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక తెలుగుదేశంపార్టీకే ఉందని అన్నారు. హైదరాబాద్ కు ఐ.టీ తెచ్చానని ఖమ్మం అభివృద్ధి తానే చేశానని చెప్పుకోవడం హాస్యస్పదమన్నారు. చంద్రబాబు ఐటీని హైదరాబాద్ కు తీసుకొచ్చినప్పుడు మీరు రాజకీయంగా కూడా లేరనే విషయాన్ని గుర్తు చేశారు. ఒక్కసారి గూగుల్లో చూసి ఎవరు తీసుకొచ్చారో తెలుసుకోవచ్చాన్నరు. ఖమ్మం సభలో బాబు ప్రసంగంలో టిఆర్ఎస్ పార్టీని గానీ, నాయకులను గానీ ఎక్కడ విమర్శించలేదని, అది బాబు గొప్పతనం అని అన్నారు. ఆయన్ను మీరు చూసి నేర్చుకోవాల్సిన అవసరం టీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉందన్నారు. ఆ జన సందోహాన్ని చూసి మీ పార్టీకీ గుండెల్లో గుబులు పుడుతోందని అన్నారు. అందుకే ఆయన మాట్లాడంగానే ఇలా స్పందిస్తూ విచిత్రకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు చంద్రహస్, ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, రాష్ట్ర కార్యదర్శి సానబోయిన శ్రీనివాస్ గౌడ్, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి భాస్కరరావు, నగర అధ్యక్షులు వడ్డే%శీ% విజయ్, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకారపు శ్రీనివాస్, అధ్యక్షుడు సన్నే అనిల్, తెలుగు యువత అధ్యక్షులు నల్లమల రంజిత్, నగర ప్రధాన కార్యదర్శి ప్యారిస్ వెంకన్న, చింత నిప్పు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘ మహాసభలను జయప్రదం చేయండి...



**మణుగూరు డిసెంబర్ 23 (విజయం న్యూస్)**

డిసెంబర్ నెలలో ఖమ్మంలో 29 30 31 జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఈ మహాసభల కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ గారు వస్తున్నారు కావున మీరందరూ వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.పోడు భూములకు గతంలో ఆన్లైన్ చేసు కోలేని వారికి మరొకసారి అవకాశం ఇచ్చి పోడు భూములకు సర్వే చేయాలని సిపిఎం కార్యవర్గ సభ్యులు పగిడేరు ఎంపీటీసీ కుంజ కృష్ణకుమారి మాట్లాడుతూ ...పగిడేరు ప్రక్కన ఇప్పల గుంపులో గతంలో పోడు భూములకు ఆన్లైన్ చేసుకోకపోవడం వలన ఈ మధ్యకాలంలో పోడు భూములకి సర్వే చేసిన సందర్భంగా ఇక్కడ సర్వే చేయలేదు ఇక్కడ 20 25 సంవత్సరాల నుండి పోడు కొట్టుకొని పోడే జీవనాధారంగా బ్రతుకుతున్న వీరందరికీ సర్వే చేయకపోవడం వలన పోడు పట్టాలు అవకాశం లేకుండా పోయింది. అందుకని వీరందరికీ మరొక సారీ ఆన్లైన్ అవకాశం ఇచ్చి పోడు భూములన్నిటికీ సర్వే చేయాలని అలాగే రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించాలని. వందరోజుల పనికి గాను 200 రోజులు పని కల్పించాలని . చేసిన కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని చేసిన వారి అందరికీ మిగులు బకాయిలు చెల్లించాలని అట్లాగే అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టించాలని లేనిపక్షంలో భూమి ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని .రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వీటన్నిటి కొరకు ప్రభుత్వాలపైన ఒత్తిడి తేవాలన్న ఈనెల 29వ తారీకు ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభ జయప్రదం చేయాల నీ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు మండల కమిటీ సభ్యులు బొల్లం రాజు ,ఊరి పెద్దలు మడకంసంతోష్ ,కుంజ జోగయ్య ,బడిసే శ్రీనివాస్, నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిష్కారానికై కృషిచేస్తా : ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**టి డబ్ల్యు జె ఎఫ్ నియోజకవర్గ మహాసభల బ్రోచర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు. పెండింగులో ఉన్న జర్నలిస్టుల సమస్యల కృషికి ముందుంటా. రేగా కాంతారావు.**




**భద్రాద్రి కొత్తగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వాపురం మండల కేంద్రంలో ఈ నెల 28న జరుగనున్న పినపాక నియోజకవర్గ మహాసభల కరపత్రాలను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టిందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు దూసుకు పోతుందన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు విస్తృత ప్రచారం చేసేది మీడియా మాత్రమే అని, మీడియా సమాజ హితం కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న సమస్యలను వెంటనే తీర్చేలా కృషచేస్తానన్నారు. త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పినపాక నియోజకవర్గ మహాసభలు ఆశ్వాపురంలో జరుగనున్న సందర్భంగా సభలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్రీ అనిల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ స్యులుడు వెలమ రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ములకలపల్లి గోపీనాథ్, తునటి నర్సింహా రావు తదితరులు .

# సేవ్ ఎనర్జీలో ఉమేష్ కు గోల్డ్ మెడల్

**ఏన్కూర్, డిసెంబర్ 22 (విజయం న్యూస్)**




ఏన్కూర్ కు చెందిన ఉరిమెళ్ళ ఉమేష్ అనే విద్యార్థికి సేవ్ ఎనర్జీ అంశంలో గోల్డ్ మెడల్ లభించింది. ఈనెల 14 నుంచి 21 వరకు హైదరాబాదులో ది ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా హైదరాబాదులో చదువుతున్న ఉమేష్ అనే విద్యార్థి ఈ వారోత్సవాలలో పాల్గొని సరికొత్త ఆలోచనతో ఎనర్జీని ఏ విధంగా పొదుపు చేయాలని దానిపై పోస్టర్ స్లొగన్స్ ను ప్రదర్శించాడు. ఇందుకుగాను ఉమేష్ ను అభినందించారు. ఈ పోస్టర్ను జాతీయస్థాయిలో ప్రదర్శించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పొదుపు వారోత్సవాల చివరి రోజు అయిన బుధవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ చైర్మన్ ఇనుగుర్తి శ్రీనివాస చారి, ఐ ఈ ఐ టి ఎస్ సి చైర్మన్ బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా ఉమేష్ గోల్డ్ మెడల్ మేమేంటో ను అందుకున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులు ఉరిమెళ్ళా లింగా చారి, పావని కుమారి లను అభినందించారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**ఏన్కూర్,డిసెంబర్ 22 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లోని పలు పాఠశాలల్లో గురువారం జాతీయ గణిత దినోత్సవాన్ని జరిపారు. కస్తూరిబా బాలికల విద్యాలయం, గురుకుల బాలుర విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజునే జాతీయ గణిత దినోత్సవం నిర్వహిస్తారు. అతి చిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, గురుకుల బాలుర విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలో ఎంపీపీ దొడ్డ



**తల్లాడ డిసెంబర్ 23 విజయం న్యూస్:**

ప్రజలు స్నేహ స్వేచ్ఛ వాతావరణంలో జీవించాలని క్రీస్తు చేసిన త్యాగం మరువలేనిదని ఆయన చూపిన మార్గం సమస్త మానవాళికి మార్గదర్శకాలని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో లూర్దు మాత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జెస్సింత మేరీ అధ్యక్షతన సెమీ క్రిస్టమస్ వేడుకలు వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ నేడు ప్రజల్లో స్వార్థ స్వభావాలు పెరిగిపోయాయని ప్రతి ఒక్కరూ సంకుచిత భావాలు విడిచిపెట్టి స్నేహ స్వభావంలోకి రావాలని క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని అప్పుడే క్రీస్తు ఆలోచన విధానం ప్రజాస్వామ్యంలో ఒక ప్రశాంత వాతావరణ నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో,పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జెస్సింత్ మేరీ,సొసైటీ చైర్మన్ వీర మోహనరెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధువుని ఆశీర్వదించిన జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, సీనియర్ నాయకులు



**తాడ్వాయి డిసెంబర్ 22 (విజయం న్యూస్):-**

మేడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ తహర్ పాషా కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన లిజడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మేడారం సర్పంచ్ చీడం బాబురావు, మాజీ మండల అధ్యక్షులు బాపిరెడ్డి, ఆలం శోభరాణి, సిద్దబోయిన వసంతరావు, అలకుంట కృష్ణ, గజ్జెల సమ్మయ్య, ఎండీ రఫిక్, సుంకోజు బ్రహ్మాచారి, గండికోట నారాయణ, కోట సురేష్ పాల్గొన్నారు.

# దళితులపై కపట ప్రేమ చూపిస్తున్న కేసీఆర్

– రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతుంది
– ఆర్ పీఐ జాతీయ కౌన్సిల్ మెంబర్ పేరం శివనాగేశ్వరరావు

**అశ్వరావుపేట(చంద్రుగొండ), డిసెంబర్ 22(విజయంన్యూస్):**
తెలంగాణ లో దళితులను సీఎం చేస్తానని , మూడెకరాల భూమి , ఇస్తానని చెప్పిన కేసీఆర్ పదవీ వ్యామోహంతో దళితులను మోసం చేశాడని,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్ పిఐ ) నేషనల్ కౌన్సిల్ మెంబర్ పేరం శివ నాగేశ్వరావు ఆరోపించారు. గురువారం మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో మూడు జిల్లా ల పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ..బిఆర్ ఎస్ పార్టీ పేరుతో జాతీయ స్థాయిలో పిఎం మోదీని కెసిఆర్ ఢీ కొట్టడం చాలా కష్టమని తెలిపారు. పి ఎం మోడీ దేశంలో మహానాయకుడని కొనియాడారు. తెలంగాణ లో సీఎం కేసీఆర్ ప్రజల డబ్బులను ఉపయోగం లేని ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో కమీషన్ల కోసం కాంట్రాక్టర్లకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలన గాలికి వదిలేసి బిఆర్ఎస్ పార్టీ అని దేశవ్యాప్తంగా తిరగడం తప్పితే తెలంగాణ ప్రజలకు మంచి చేసే ఉద్దేశం ఏమి కనిపించడం లేదని విమర్శించారు. ఫిబ్రవరి 3 న హైదరాబాద్ లో ఆర్ పి ఐ జాతీయ అధ్యక్షులు కేంద్ర మంత్రి రాందాస్ అతవాలేల తో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశం విజయవంతం చేసేందుకు అధిక విజయవంతం





చేసేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు. ఆర్ పి ఐ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ ఇంచార్జిగా మద్దిశెట్టి సామేల్ ని నియమిస్తూ ఉత్తర్వులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పిఐ ఓసి రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ గౌడ్, బీసీ సేన ఏపి రాష్ట్ర అధ్యక్షడు శాంతి నాగరాజు గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం: మహబూబాద్ జిల్లాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన బిజెపి పార్టీ నాయకులు...



**తాడ్వాయి డిసెంబర్ 22(విజయం న్యూస్)**
ఎస్ ఎస్ , తాడ్వాయి మండలం , మేడారం గ్రామంలో బూత్ అధ్యక్షులు వల్లెపు కిరణ్ అధ్వర్యంలో మేడారం మాజీ బూత్ అధ్యక్షులు నాలి శేఖర్ ఇటీవల కాలంలో పరమవదించగా గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి బారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. అనంతరం వారి కుటుంబానికి 2500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు ,జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరి నరేష్ ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి ,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు ,జిల్లా నాయకులు సయ్యద్ నాగుల్ మీరా ,మండల ఉపాధ్యక్షుడు సిద్దబోయిన పాపారావు ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఇప్ప ప్రకాష్ రావు ,ఆలకుంట చిన్న ,మాదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– క్రైస్తవులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్.. – అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వరరావుపేట(చంద్రుగొండ), డిసెంబర్ 22(విజయంన్యూస్):**
రాష్ట్ర%ంలో అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు . గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రైస్తవులు 119 మందికి కానుకలను అందజేశారు . అదేవిధంగా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లను లబ్ధిదారులకు అందించి , ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకు ప్రారంభించారు . వైద్య సిబ్బందికి డ్యూటీ దుస్తులను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వం తల్లిబిడ్డల కోసమే న్యూట్రీషన్ కిట్లను అందిస్తుందని , అందులో మన జిల్లాను ఎంపిక చేయటం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు . పేదలు , బడుగు , బలహీనవర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు . అనంతరం ఆదివాసి గిరిజనులు తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతిని సమర్పించగా , వెంటనే తహసీల్దార్ రవికుమారుకు స్థలం కేటాయించాలని ఆదేశించారు . తిప్పనపల్లి గ్రామానికి చెందిన పలువురు . తమకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోని తొలిజాబితాలో పేర్లు మంజూరి చేసి , రెండో జాబితాలో మరోకరికి అవకాశం కల్పించారని , తమ పేర్లను ఎందుకు తొలగించారో చెప్పారని ఎమ్మెల్యేకు వినతిని సమర్పించగా , వెంటనే సరియైన విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే



తహసీల్దారు ఆదేశించారు . ఆయన వెంట ఎంపీపీ బానోత్ పార్వతి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ , ఎంపీటీసీలు దారా వెంకటేశ్వరరావు , లంకా విజయలక్ష్మి , భూక్య రాజి సర్పంచ్లు ఏర్పా లక్ష్మీపతి , బానోత్ కుమార్ , గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారాబాబు , సీనియర్ నాయకులు భూపతి రమేష్ , మేడా మోహన్ రావు , జడ వెంకయ్య , సంగొండి రాఘవులు , భూపతి శ్రీనివాసరావు మద్దిరాల చిన్నపిచ్చయ్య , సత్తి నాగేశ్వరరావు , గుగులోత్ రమేష్ , వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకి హాజరైన జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి







తాడ్వాయి డిసెంబర్ 22 (విజయం న్యూస్):– ములుగు జిల్లా ,తాడ్వాయి మండలం , మేడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇస్లావత్ బీమ్లా నాయక్ ఇటీవల గుండెపోటుతో మరణించగా గురువారం వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మకి హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి శ్రదంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసీ వారి కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని ధైర్యంగా ఉండాలని కోరిన జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మేడారం సర్పంచ్ చీడం బాబురావు, మాజీ మండలఅధ్యక్షులు బాపిరెడ్డి, ఆలం శోభరాణి, సిద్దబోయిన నర్సింగరావు, సిద్దబోయిన వసంతరావు, అలకుంట కృష్ణ, గజ్జెల సమ్మయ్య, ఎండీ రఫిక్, సుంకోజు బ్రహ్మాచారి, గండికోట నారాయణ, కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 24న జరగబోయే దళిత గర్జన సభను విజయవంతం చేయాలి....

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు...



**తాడ్వాయి డిసెంబర్ 22 (విజయం న్యూస్):–**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 24న పసరలో జరగబోయే దళిత గర్జన సభను విజయవంతం చేయా లని పిలుపునిచ్చిన ఎస్సీ సెల్ తాడ్వా యి మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని దలితలు అందరు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని దళిత గర్జన సభలో దళితులంత ఏకమై ప్రభుత్వాన్ని నిలదీయాలని ద్వజమెత్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకురాలు జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క , రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరి గరి ప్రీతం, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ హాజరవుతారు.కావునా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దళిత కాంగ్రెస్ నాయకులు, మహిళలు, నిరుద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన టాస్కోర్స్ అధికారి




**ఏన్కూర్, డిసెంబర్ 22 (విజయం న్యూస్)**
ఏన్కూరు మండలంలోని నాచారం – మేడేపల్లి అటవీ ప్రాంతాన్ని గురువారం ఖమ్మం జిల్లా అటవీ శాఖ టాస్కోర్స్ రేంజ్ అధికారి కవితా మాధురి పరిశీలించారు. వెంకటగిరి బీట్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అటవి జంతువుల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాసరావు, టాస్క్ ఫోర్స్ సెక్షన్ అధికారి కిషోర్, ఎఫ్ బి ఓ లు డి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రోటరీనగర్‌లో క్షుద్రపూజలు

**-అమవాస్య రోజున పూజలు చేస్తుండటంతో స్థానికులు ఆగ్రహం**

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు - పూజలు చేసేవారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



ఖమ్మం నగరంలో క్షుద్రపూజలు చేస్తున్నారు.. ఖమ్మం నగర నడిబొడ్డున జనం తిరిగే ప్రాంతంలో ఓ ఇంటిలో కిరాయికి ఉంటున్న ఓ ఇద్దరు క్షుద్రపూజలు చేస్తుండటంతో స్థానికులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది మహిళలు, స్థానికులు కలిసి ఆ ఇంటిని పరిశీలించి అక్కడ జరుగుతున్న సంఘటనను నేరుగా వీడియోలు తీసి అక్కడ క్షుద్రపూజలు చేస్తుండటంపై ఆగ్రహించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, తక్షణమే స్పందించిన టూటౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పూజలు చేస్తున్న ఓ మహిళ, ఓ పురుషుడ్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ విషయంపై స్థానికులు మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా ఇక్కడ అమవాస్య రోజు, శుక్రవారం రోజున ఇంట్లో నుంచి పొగలు వస్తున్నాయని, ఇతర రోజుల్లో పొగలు రాకపోవడంతో అనుమానించామని చెబుతున్నారు. అక్కడ ఏదో జరుగుతుందని అనుమానించి గురువారం స్థానికులందరం కలిసి ఈ ఇంటిని పరిశీలించగా క్షుద్రపూజలు చేస్తున్నారని తెలిపారు. ఏం పూజలు చేస్తున్నారని అడిగితే లక్ష్మీదేవికి పూజ చేసుకుంటున్నమని, హోమం చేస్తున్నామని చెబుతున్నారని, కానీ అక్కడ పుర్రెలు, కత్తులు, పసుపు కుంకుమతో పూజలు చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా క్షుద్రపూజలు చేస్తున్నారని, ప్రజలు నివాసం ఉండే ఈ ప్రాంతంలో కిరాయికి తీసుకుని క్షుద్రపూజలు చేయడంతో భయమేస్తుందన్నారు. ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో..

# పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు

**కొఠారి డ్రిప్ కంపెనీ స్టాల్‌ను పరిశీలించిన డి. హెచ్.ఎస్.ఓ...జినుగు మరియన్న**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్22(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్ర మ శాఖ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పామాయిల్ సాగుపై అవగాహన కార్యక్రమం ఘనం గా జరిగింది. 50వేల ఎకరాల పామాయిల్ సా గు లక్ష్యంగా పామాయిల్ గింజలతో తయారు చేసిన లోగో,కొఠారి అగ్రిటెక్ డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పామాయిల్ మొ క్కలతో,తోట మాదిరిగా చూపించి,నాణ్యమై న డ్రిప్ పరికరాలతో అమర్చి నీళ్లను మొక్కల కు అందేలా ఏర్పాటు చేసిన కొఠారి కంపనీ స్టాల్ ను జిల్లా ఉద్యానశాఖ అధికారి జినుగు మరియన్న,రైతులతో పరిశీలించి కంపెనీ వారిని ప్రశంసించారు. మరికొన్ని సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేసిన..కార్యక్రమానికి వచ్చినటువంటి రైతు లు ఎక్కువగా డ్రిప్ తో ఏర్పాటు చేసిన పామాయిల్ తోటనే పరిశీలించటం జరిగింది. కార్యక్రమంలో కొఠారి కంపెనీ స్టేట్ కో-ఆర్డినేట ర్ సాయి ప్రకాష్,ఏరియా మేనేజర్ నవీన్, డిసిఓలు కొమ్ము వినయ్,మిడిదొడ్ల ఉమేష్, ఫీల్డ్ ఆఫీసర్లు బిక్షంరెడ్డి,సుబ్బారావు,నరసింహారావు,రాంబాబు,డీలర్లు,తదితరులు పాల్గొ న్నారు.

# రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్.**







**తాడ్వాయి డిసెంబర్ 22 (విజయం న్యూస్):-**

భారతదేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాసా రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తస్లీమా హాజరయ్యారు, విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ఎక్స్పరిమెంట్స్ (ఎగ్జిబిట్స్)ను పరిశీలించిన తస్లీమా విద్యార్థులను అభినందించారు,అనంతరం తస్లీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత విద్యకు పునాది వేసుకొని దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలు కావాలని తస్లీమా అన్నారు,

# సింగరేణి డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేగా



**మణుగూరు రూరల్ డిసెంబర్ 22(విజయం న్యూస్).**

రేపు జరగబోయే సింగరేణి డే కార్యక్రమం నకు ఎం ల్ ఏ, ప్రభుత్వ విప్ రేగా. కాంతారావు ని ముఖ్య అతిథి గా పాల్గొనవలసినదిగా ఆహ్వానం అందజేసిన సింగరేణి అధికారులు.

## దమ్మక్కపేట, చిక్కుడుగుంట గ్రామాల మధ్య ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు మండల నాయకులు కురసం. రామకృష్ణ,.**



**మణుగూరు రూరల్ డిసెంబర్ 22 (విజయం న్యూస్).**

దమ్మక్కపేట, చిక్కుడుగుంట గ్రామాల మధ్య ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మణుగూరు మండల నాయకులు కురసం. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మక్కపేట, చిక్కుడుగుంట గ్రామాల మధ్య ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా తయారై ఆ మధ్యలో ప్రయాణించాలంటే మోటార్ సైకిళ్ళు, ఆటోలు, లారీలు, బస్సులు తదితర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న మహిళలు ఆ మధ్యలో ఆటోలలో ప్రయాణించలేని దుస్థితి ఏర్పడి, ఆ మధ్యలో ఆటో దిగి కాలినడక నడిచి వెళ్ళవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆ రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నామా కు కేంద్ర మంత్రి క్షమాపణలు

**నామా నాగేశ్వరరావు కు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి లేఖ**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావుకు కేంద్ర కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాండవీయ మనసుఖ్ క్షమాపణలు చెప్పారు. పార్లమెంట్ లో జరిగిన చర్చలో భాగంగా జరిగిన పొరపాటును గుర్తించిన కేంద్రమంత్రి మనసుఖ్ మాండవీయ తన పొరపాటును అంగీకరిస్తూ నామ నాగేశ్వరరావు కు లేఖ వ్రాశారు. "బల్క్ డ్రగ్ పార్క్" ను తెలంగాణ కు కేంద్రం కేటాయుంచిందని లోకసభలో మౌఖికంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి మనసుఖ్ మాండవీయ, ఆ తరువాత తన పొరపాటును తెలుసుకున్నారు. ౣ లోకసభ లో "భారత రాష్ట్ర సమితి" ( బిఆర్ఎస్) నాయకుడు నామా నాగేశ్వరరావు "బల్క్ డ్రగ్ పార్క్"ల కేటాయింపు ల విషయంలో ఈ నెల 16 వతేదీన ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి. సభాముఖంగా తెలంగాణ కు కేటాయించామని మంత్రి చెప్పారు. అయుతే ఆయన ఇచ్చిన సమాధానం వాస్తవం కాదని, తర్వాత కేంద్ర మంత్రి కి దృష్టికి తీసుకెళ్లిన నామా నాగేశ్వరరావు, ౣ వాస్తవం తెలుసుకుని నామాకు క్షమాపణలు కోరుతూ కేంద్ర మంత్రి లేఖను రాశారు. తానిచ్చిన సమాధానాన్ని సరిచేసుకుంటున్నట్లు లిఖిత పూర్వకంగా నామాకు లేఖ వ్రాశారు.

# కూసుమంచి మండల ప్రజానీకానికి కృతజ్ఞతలు

### -కూసుమంచి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జర్పుల శ్రీనివాస్



**కూసుమంచి, డిసెంబర్ 22 (విజయంన్యూస్)** ఖమ్మం లో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభలో అశేష ప్రజానీకం హాజరై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి నీరాజనాలు పలికిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కూసుమంచి మండల అధ్యక్షుడు జర్పుల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు పర్యటన సక్సెస్ కావడంతో కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంకు చేరుకున్న పార్టీ అధినేత చంద్రబాబు నాయుడికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివచ్చి ఘనస్వాగతం పలికిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కూసుమంచి మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన, ఖమ్మంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన కూసుమంచి మండల తెలుగుదేశం పార్టీ ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు అభిమానులకు, సానుభూతిపరులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ సజావుగా విజయవంత కావటానికి సహకరించిన ముఖ్యంగా మీడియా సోదరులకు, పోలీస్ అధికారులకు, సహకరించిన వ్యాపార మిత్రులకు, కూసుమంచి మండల కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఎక్కడుంది అనే వారికి ఖమ్మం బహిరంగ సభనే ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు. సుమారు లక్షకు పైగా జనం తరలిరావడం, ఖమ్మం పురవీధులు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నిండిపోయిందని అన్నారు. ఇంత పెద్దఎత్తున జనం తరలిరావడంతో అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగుడెతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఖమ్మం బహిరంగ సభ ఒక నాంధి కాబోతుందన్నారు.

# శబరి గిరీశుని సేవలో పొంగులేటి సోదరులు



**(ఖమ్మం-విజయంన్యూస్):**

హరిహరసుతుడు... శబరి గిరీశుడు... పంబావాసుడు... శ్రీ అయ్యప్పస్వామి వారి సేవలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి సోదరులు గడిపారు. కాలినడకన శబరి కొండపైకి చేరుకుని శ్రీ మణికంఠుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ శబరీశుని కరుణాకటాక్షలు ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజానీకంపై ఎల్లప్పుడూ ఉ ండాలని వేడుకున్నారు. ఈ పర్యటనలో వారి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, రామసహాయం నరేష్ రెడ్డి, జారె ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది బీజేపీ పార్టీ ప్రభుత్వమే

### - సీఎం కేసీఆర్ మోసపూరిత మాటలను ప్రజలు గమనించారు
### - రాబోయే రోజుల్లో భారీగా చేరికలు ఉంటాయి
### - విలేకర్ల సమావేశంలో స్పష్టం చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**




భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పదాధికారుల సమావేశం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని హోటల్ వంశీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారి శృతి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలందరూ ఈ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దళితులను మోసం చేశారని అన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు వెంటనే మంజూరు చేయాలని, ఖాళీ స్థలము ఉన్నచోట ఇల్లు కట్టుకుంటే ముఖ్యమంత్రి గారు ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీలో మంత్రులుగా పదవులను వెలగబెడుతున్న వారు ఎవరు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని ఈసారి జరిగే ఎన్నికలలో ఈ మంత్రులంతా ఓడిపోతారని ఆమె అన్నారు. త్వరలోనే ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున చేరికలు ఉన్నాయని రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట కాబోతోందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలను రైతులతో కలిసి ముట్టడి చేస్తామని, అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ కడగంచి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నే ఉదయ ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, రుద్ర ప్రదీప్, నున్న రవికుమార్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాలపల్లి విజయరాజు, రాష్ట్ర నాయకులు ఉప్పల శారద, దేవకి వాసుదేవరావు, ఇతర జిల్లా నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పివి రావు ఆశయాలను కొనసాగిస్తాం



**కూసుమంచి, డిసెంబర్ 22(కూసుమంచి)**

పివి రావు ఆశయాలను కొనసాగి స్తామని మాల మహానాడు జిల్లా నాయకులు కొరవి వెంకటరత్నం పాలేరు డివిజన్ నాయకులు మల్లేపల్లి మాజీ సర్పంచ్ తేలగమళ్ళ కాశయ్య పేర్కొన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలో సెంటర్ నందు పివి రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సలవాది ధనరాజ్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దిగవంగత నేత పివి రావు ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ సామాజిక వర్గాల సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని విద్యలో గాని ఉద్యోగంలో గానీ ఎలాంటి విభజన లేకుండా ఐక్యతతో ఉండాలని అన్నారు.కానీ కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వభావం కోసం ఎస్సీ కులాల మధ్య చిచ్చుపెట్టి తమ పబ్బం కడుకుం టున్నారని వారు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని జరుగుతున్న పోరాటంలో మరియు కోర్టు కేసు విచారణలను సవాల్ చేస్తూ ఎస్సీ వర్గీకరణ జరగకుండా అడ్డుకున్నారని తుది శ్వాసవిడిచే వరకు మాలల పక్షపాతిగా ఆయన జీవించాడని అనేక పోరాటాలు చేశారని అలాగే పివి రావు జీవితంలో మాలలకు నష్టం జరగకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని ఏబిసిడిల వర్గీకరణ జరగకుండా కోర్టు స వాళ్లు ఎదుర్కొని ప్రతి సవాళ్లు వేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మాల మానాడు జిల్లా నాయకులు కొరివి వెంకటరత్నం మాల మానాడు పా లేరు డివిజన్ నాయకులు సలవాది ధనరాజ్,మల్లేపల్లి మాజీ సర్పంచ్ తేలగామల్ల కాశయ్య, సీనియర్ పాత్రికేయులు పప్పుల శ్రీనివాసరావు, నీరుడు,లాజరస్, కూసుమంచి మాజీ సర్పంచ్ కందుల నరసింహారావు, కందుల గోపి, దార జనార్ధన్, దామల్ల పాపారావు, అంతోటి పుల్లయ్య, దామల్ల హనుమంతరావు, అంతోటి పుల్లయ్య, జమా తోడేటి వెంకన్న, సాలే వీరబాబు,పేరం అనిల్, కందుల మల్లయ్య, శానం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి జోసెఫ్ కో-క్యాతేడ్రల్ చర్చిని విద్యుత్ దీపాలతో శోభియామానంగా అలంకరణ



ఖమ్మం-విజయంన్యూస్)

లోకరక్షకుడైన యేసు ప్రభు జన్మదిన వేడుకల సందర్భంగా చర్చిలు ముస్తాబవుతున్నాయి . ఇందులో భాగంగా ఖమ్మం మాన్ ఫోర్ట్ హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న ఎస్టి జోసెఫ్ కో - క్యాతేడ్రల్ చర్చిని విద్యుత్ దీపాలతో శోభియామానంగా అలంకరించారు. ఆదివారం క్రిస్మస్ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా జరుపుకునేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారు. క్రైస్తవ మతస్తులు తమ ఇండ్లపై నక్షత్రాలను ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. హ్యాపీ క్రిస్మస్ సందర్భంగా బట్టల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# మహిళలపై దాడులను నివారించాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
### -ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి విజ్ఞప్తి.

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా వర్క్ షాప్ బండి పద్మ అధ్యక్షతన ఖమ్మం సుందరయ్య భవన్లో గురువారం జరిగింది. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరై మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళల మీద దాడులు, హత్యలు, హత్యాచారాలు పెరుగుతున్నాయని, దీనికి కారణం బిజెపి పెద్దలు మహిళల వస్త్రధారణ మీద, ఒంటరిగా వివిధ వృత్తులు చేసుకోవడాన్ని తప్పుపడుతూ మాట్లాడుతున్నారని, దీన్నికొందరు దుండగులు ఆసరాగా తీసుకుని మహిళల్ని హింసిస్తున్నారని ఆమె అన్నారు. బిజెపి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తూ మహిళలను వంటింటికే పరిమితం కావాలని మహిళల స్వేచ్ఛ స్వతంత్రాలపై అనేక అంక్షలు విధించడం బిజెపిదుర్భివృద్ధికి ని దర్శనం అన్నారు. సమాజంలో సగ భాగమైన మహిళలకు విధాన నిర్ణయాల్లో భాగం కల్పించేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తీవ్ర జాప్యం చేస్తున్నాయని కేంద్ర పాలక ప్రభుత్వాలను ఆమె విమర్శించారు.ఆదాయం మరిగిన కేంద్ర, రాష్ట్ర , పాలకులు, మద్యాన్ని వనరుగా భావిస్తూ రాష్ట్రంలో దేశంలో మత్తుపదార్థాలైన గుడుంబా గంజాయి ప్రోత్సహిస్తున్నారని యువకులకు అందుబాటులో ఉంచుతున్నారని, వీటి వలన మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. మద్యం గంజాయి మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు .మహిళల పట్ల వివక్ష చులకన భావాలతో మహిళలపై హింస, ఆకృత్యాలు పెరుగుతున్నాయని, సినిమాల్లోనూ, టీవీ ఛానల్ లోనూ, మహిళలను కించపరిచే డైలాగులు, అశ్లీల దృశ్యాలు, స్త్రీలపై వివక్షను మరింత పెంచుతున్నాయని, ఆమె విమర్శించారు. అన్ని పనుల్లో శ్రమ దోపిడీకి గురవుతున్నది మహిళలే అని ఆమె అన్నారు. సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వమే నిర్ణయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్,పెట్రోల్, గ్యాస్,ధరలు పెంచి అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలను పెంచి మహిళపై భారాలను మోపిందని. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతోటి మహిళలు నిత్యవసర వస్తువులను కొని తినలేక రక్తహీనత తోటి బాధపడుతున్నారని ఆమె అన్నారు. జీవనం కోసం కూలి పని చేసుకుంటున్న మహిళలు ఎక్కువ మంది ఉన్నారని వీరందరికీ కేరళ తరహాలో రేషన్ దుకాణాలు ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులు అందించాలని,విద్య, వైద్యం, కేరళ తరహాలోనే భారతదేశంలో, తెలంగాణలో కూడా, అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేరళలో మహిళల పక్షపాతిగా పేదల పక్షపాతిగ పినరై విజయన్ పరిపాలన కొనసాగుతుందని, ఆ విధానాలు అమలు కోసం ఖమ్మం జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల ప్రారంభ సందర్భంగా డిసెంబర్ 29వ తారీకు ఖమ్మం పటేల్ గ్రౌండ్లో జరిగే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, జిల్లా నాయకురాలు మెరుగు రమణ, ఎస్ కె మేహ్రూనీసాబేగం, నాగ సులోచన, ప్రభావతి, ఎస్.కె సైనా, భాగం అజిత, వంగూరి రమ, ఎం నాగమణి, బెల్లం లక్ష్మి, మందడపు పద్మ, కుమారి, అమరావతి, అరుణ, ఫరీదా,తదితరులు పాల్గొన్నారు.

# ఆయుస్మాన్ నిధుల్లోనూ వివక్షే

### -తెలంగాణాకు అరకొర కేటాయింపులా? - మిగతా రాష్ట్రాలకు భారీ కేటాయింపులు
### - 2021 -22 లో తెలంగాణా కు కేవలం రూ.12.25 కోట్లే
### - ప్రపంచ బ్యాంకు అనుమతితో భారీ రుణ ఒప్పందాలు
### -కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు

**ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 22 :**



ప్రధానమంత్రి ఆయుస్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం ఏబిహెచ్ఐఎం) పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం కేటాయిస్తున్న నిధులు మరీ అరకొరగా ఉంటున్నాయని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీ నామ ఈ విషయమై గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య అవసరాలు తగ్గట్టు కేంద్రం నుంచి నిధులు కేటాయింపులు ఉండడం లేదని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలతో సమానంగా కేటాయింపులు లేకపోవడంతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సొంత నిధులు ఖర్చు చేస్తూ వైద్య రంగాన్ని దేశంలోనే మేటీగా చేశారని అన్నారు. ఈ పథకం అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ అనుమతితో ఏడిబి వంటి ఆర్థిక సంస్థల నుంచి పెద్ద ఎత్తున రుణాలను తీసుకుంటూ తెలంగాణ పట్ల తీవ్ర వివక్షత చూపిస్తున్నారని నామ ధ్వజమెత్తారు. డిసెంబర్ 13,2022 నాటికి ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్(ఏడిబి)తో రూ. 300 మిలియన్లకు, జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ తో 50 బిలియన్లు. ప్రపంచ బ్యాంక్ నుంచి యుఎస్ డి 1 బిలియన్ కు రుణ ఒప్పందాలు చేసుకున్న కేంద్రం తెలంగాణా రాష్ట్రానికి ఆయుస్మాన్ పథకం కింద నిధులు ఇచ్చే విషయంలో వివక్షతను చూపిస్తుందని అన్నారు. 2021 - 22 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా రూ.584.04 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మాత్రం కేవలం రూ.11.25 కోట్లు మాత్రమే నిధులు కేటాయించి, చేతులు దులుపుకుందని విమర్శించారు. అలాగే 2022- 23 ఆర్థిక సంవత్సరంలో పథకానికి రూ.4176.84 కోట్లు కేటాయించిన కేంద్రం తెలంగాణకు మాత్రం కేవలం రూ. 102.91 కోట్లు మాత్రమే నిధులు ఇచ్చి, వివక్షత చూపించిందన్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే ఈ కేటాయింపులు మరింత స్వల్పంగా, దారుణంగా ఉన్నాయని నామ అన్నారు. గుజరాత్ రాష్ట్రానికి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 118.30 కోట్లు, జార?ండ్ కు రూ. 240.16 కోట్లు, మహారాష్ట్రకు రూ.130.79 కోట్లు, ఉత్తరప్రదేశ్ కు రూ. 650.23 కోట్లు కేటాయించారని అన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ సమాధానం ఇస్తూ ప్రధాన మంత్రి ఆయుస్మాన్ భారత్ ఇన్ఫ్రాస్టక్చర్ మిషన్ పథకాన్ని అక్టోబర్ 25,2021న ప్రారంభించామని, దేశ వ్యాప్తంగా ప్రజా ఆరోగ్య సంరక్షణ, మౌలిక నదుపాయాలను బలోపేతం చేసేందుకు ఈ పథకానికి రూ. 64,180 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

# మతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ పాలన

### - క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



**(ఖమ్మంకార్పోరేషన్-విజయంన్యూస్)**

ఖమ్మం నగరంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే నిర్వహిస్తున్న మెగా క్రిస్మస్ వేడుకలు సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రేమ విందు, మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రార్ధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మన ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు అన్ని మతాల వారి సాంప్రదాయాలను గౌరవిస్తూ,పేద క్రైస్తవులకు ప్రతిష్టాత్మకంగా చేపట్టే క్రిస్టమస్ విందు కార్యక్రమాల్లో క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు . పేద ప్రజలకు మేయర్ చేతుల మీదుగా ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అర్బన్ తాసిల్దార్ శైలజ, మంత్రిగారి వ్యక్తిగత సహాయకులు, చిరుమామిళ్ల రవి కిరణ్, పీస్ కమిటీ అధ్యక్షులు బాలస్వామి, శేఖర్ బాబు, కొమ్ము బాబురావు, పాల్ సంజీవ రావు, వేముల సత్యం, జాన్ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విప్, ఎమ్మెల్యే రేగా విస్తృత పర్యటన



**అశ్వాపురం, డిసెంబర్ 22, (విజయం న్యూస్)**

మండలంలోని కళ్యాణపురం, గోపాలపురం, అను శక్తి నగర్, జగ్గారం, అశ్వాపురం, తురుమల గూడెం, గొందిగూడెం, గొందిగూడెం కొత్తూరు, ఎలకలగూడెం, రామవరం, వెంకటాపురం, చింతిర్యాల కాలనీ, సంద్రల బోడు, గొల్లగూడెం గ్రామాలలో మొత్తం కోటి 20 లక్షల విలువ గల సీసీ రోడ్ల నిర్మాణాలను గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగ కాంతారావు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, చేపట్టారు.

ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూగ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రతిపల్లె అభివృద్ధి లక్ష్యమని, సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి తో గ్రామాల అభివృద్ధి చేయడం జరుగుతున్నదని, గ్రామ గ్రామాన వైకుంఠధామాలు ప్రభుత్వ మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని, గ్రామాలలో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకలతో దర్శనమిస్తున్నయని అన్నారు, అనేక గ్రామాలలోనూ ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందుతున్నాయని అన్నారు. ప్రతి పల్లెకు పక్క రోడ్డు ను నిర్మించాలని సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని అన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలందరూ భాగ్యస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.